స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 90 | మంగళవారం, 18 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 90 | TUESDAY, AUGUST 18, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ

2లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



2 లో..



## కార్పొరేట్‌కు దీటుగా

# ప్రభుత్వ వైద్యం

కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఉస్మానియా, టిమ్స్, వరంగల్ ఆస్పత్రులను తీర్చిదిద్ది పేదలకు వైద్యసేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని సీఎం తెలిపారు. విద్యలో అనేక నూతన విధానాలను తీసుకొచ్చామని వివరించారు. పేదల వైద్యాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు మన విద్యార్థులకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.

### విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి
- విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది
- ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేశాం
- గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు
- 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తాం
- అన్ని ఆస్పత్రులు పూర్తయితే 10వేల పడకలు అందుబాటులోకి వస్తాయని అంచనా
- సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వై ద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలి పారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మిగతా 2లో..

## 22(ఏ) భూముల అప్‌డేట్‌లో

# పొరపాటు జరిగింది

- అధికారుల తరపున క్షమాపణలు కోరిన మంత్రి పొంగులేటి
- ప్రైవేటు ఆస్తులను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని హామీ
- ఫిర్యాదుల పరిష్కారం కోసం 18005994788 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు
- ఎలాంటి ఆందోళన వద్దు
- ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం
- మీడియా సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి వివరణ



హైదరాబాద్, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):

ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో విడియాతో పొంగులేటి మాట్లాడుతూ.. అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరపున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1800599 4788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి మిగతా 2లో..



## డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా


- ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా
- సీలింగ్ చట్టం ఎత్తేశాక మళ్లీ ఎందుకొచ్చింది
- సిఎం రేవంత్ ఇల్లు జాబితాలో వచ్చాకనే చురుకు
- పాలనపై పట్టు లేదనడానికి ఇదే పెద్ద నిదర్శనం
- మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీష్‌రావు ఆగ్రహం

2

## డిఎస్‌సి నియామకాల్లో

# డీవియేషన్ లేదు

- 15,194 టీచర్ల పోస్టుల భర్తీ పారదర్శకంగా జరిగింది
- నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్‌లైన్‌లోనే
- డీఎస్సీపై వైసీపీవి హిట్ అండ్ రన్ చర్యలు
- ఒడిశా కూలీలు, 90 ఏళ్ల జగన్ జెన్జీలతో ఫేక్ ప్రదర్శనలు
- ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని వైసీపికి సవాల్
- శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- అసెంబ్లీకి రాకుండా పబ్జీలా?
- నాలుగురోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- 19న గ్రూప్‘1 అక్రమాలపై చర్చ



అమరావతి, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):

మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. డీఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... “మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు మిగతా 2లో..



## తెలంగాణలో సర్

# జాబితా విడుదల

- 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు స్వీకరణ
- 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తింపు
- సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు
- ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ పక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు మిగతా 2లో..

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు

# తొలి విమానం రాక

- ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- ఏపీ అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు
- తొలి విమానం ప్రారంభంపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హర్షం

అమరావతి, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):

భోగాపురం అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు ప్రారంభం కావడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ విడియా 'ఎక్స' వేదికగా స్పందించారు. చరిత్రాత్మక ఘట్టానికి భోగాపురం మిగతా 2లో..





## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్

# కొనసాగుతుంది

- గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు
- అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి
- దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం
- ధర్నాలు చేసే వారు పథకలంలో తప్పిదాలపై మాట్లాడాలి
- మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి విడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మి పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 90
మంగళవారం 18 ఆగస్టు, 2026

## జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ

### 2లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 3,245 ఎకరా ల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక వాడకు రూ.15వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ల క్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. సో మవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయష్ గోయెల్ న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేష నల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అం డ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్సు లో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చు వల్గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ మీడి యో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబా ద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తా యని శ్రీధర్ బాబు వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలి పారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల పక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. భవ్య పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణాకు కేటాయించాలని మంత్రి పీయష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సర్ జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించుకోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17నుంచి అక్టోబర్ 15వరకు అభ్యంతరాలు, సం బంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. పరిశీలన పక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ పక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచారు.

## మున్సిపల్ చట్టసవరణకు ఏపీ అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఏకీకృత ఫీజులు అమలు చేసేలా సవరణలు తీసుకొచ్చారు. దీంతో ఆస్తుల బదలాయింపు పక్రియ మరింత సులభంగా, వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది.

# కార్పొరేట్కు దీటుగా సర్కారీ వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

**2027 డిసెంబర్ లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి..**

ప్రైవేటు వైద్యం ఈ రోజుల్లో అత్యంత ఖరీదు వ్యవహారంగా మారిందని రేవంత్రెడ్డి అన్నారు. తమ పాలనలో ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లిం చామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ కింద రూ.2,526 కోట్లు ఖర్చు పెట్టామన్న ఆయన, పేదల వైద్యం కో సం ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నా రు. తాము అధికారంలోకి వచ్చాక వైద్యశాఖపై రూ.21వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కూలిపోయేలా ఉందని, పదేళ్ల అధికారం లో ఉన్న వారికి ఉస్మానియా ఆస్పత్రి కడదామనే ఆ లోచన రాలేదన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్ప త్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించా మని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ను ప్రారంభించుకున్నాం. సీఎంఆరఎఫ్ కోసం రూ.2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ.5226 కోట్లు పేదల ఆరోగ్యం కో సం ఖర్చు చేశామని రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేసినట్టు తెలిపారు. 2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగ ర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. ఒక్కో



ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ను నియమించి పర్యవేక్షిస్తాం. కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయా న్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రో త్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూ చిస్తున్నానన్నారు. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి పోతున్నారు.కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్లు కట్టింది నేనే నన్ను గుర్తుప ట్టలేదా అని కేటీఆర్ అడిగాడట.అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడే వాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. విరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? వి కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు. విరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా..ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి..నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే వి పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు. కెసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా.వాళ్లు అబద్దాలు చెప్పడం మాననంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సి నియామకాల్లో డీవియేషన్ లేదు

(మొదటి పేజీ తరువాయి)

తయారవుతారని మేం విశ్వసించాం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోవిటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజి, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019‘24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై దబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు జరిగితే, టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంత వరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు పెంచాలనే లక్ష్యంతో గతంలో డ్రై రేషన్ కూడా అందించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా రాష్ట్రంలో నాడు టీడీపీనే ప్రవేశపెట్టింది. ఇంటర్ విద్య వరకూ ఈ పథకాన్ని విస్తరించాం. మహిళలకు విద్యలో కూడా రిజర్వేషన్ కల్పించేలా నిర్ణయం తీసుకున్నాం. ఉపాధ్యాయుల బదిలీని పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేకంగా ఓ చట్టమే తీసుకువచ్చాం. గడచిన 30 ఏళ్లుగా విద్యారంగంలో వినూత్న సంస్కరణల ద్వారా మార్పులు తెచ్చాం. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యా సంస్థలు సహా పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. 2019‘24 మధ్య 10‘12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు రావటం మానేశారు. అందుకే తల్లికి వందనం పేరిట పిల్లలందరికీ ఆర్థికసాయం అందించేలా మేం నిర్ణయం తీసుకుని అమలు చేశాం. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచటంతో 1 లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు వచ్చారు. “అని ముఖ్యమంత్రి అన్నారు.

**డీఎస్సీ నియామక ప్రక్రియ అంతా ఆన్లైన్లోనే**

“గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియామకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నల్ని ఎంపిక చేసి అత్యుత్తమ విధానంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సీబీటీ విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం. జోనల్, రాష్ట్రస్థాయి కమిటీతో పాటు అప్పీలేట్ అథారిటినీ కూడా పెట్టి ఫిర్యాదులను పరిష్కరించాం. స్పోర్ట్స్ కోటా కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిబంధనల్నే అమలు చేశాం. ఉద్యోగాలు వచ్చిన వారంతా అత్యుత్తమ ప్రతిభ కలిగిన వ్యక్తులు, ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించుకున్నారు. మెగా డీఎస్సీ ద్వారా తమ కష్టానికి ఫలితం దక్కిందని టీచర్లు చెప్పారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే రిజల్ట్స్ ఇచ్చాం. ఎంపిక ప్రక్రియ అంతా ఆన్ లైన్ లోనే ఉంది. ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుంది.? ప్రభుత్వంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఓ ఐఏఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. నోటిఫికేషన్లో నియామక ప్రక్రియలో ఒక్క డీవియేషన్ కూడా లేదు. లిటిగెంట్ పార్టీకి చెందిన వ్యక్తులు వందల కేసులు వేసి అడ్డంకులు సృష్టించారు. అధికారికంగా వివరణ ఇచ్చినా రోజుకో కుట్ర చేస్తూనే ఉన్నారు. డీఎస్సీపై గొడ్డలిపార్టీ ఒడిశా కూలీలతో ,90 ఏళ్ల జగన్ జెన్ జీ వ్యక్తులతో ధర్నాలు చేయించింది. ఈ ఆరోపణల్ని ఇక సహించలేక ఇప్పుడు టీచర్లే రోడ్డుపైకి వచ్చారు. మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో పెద్ద ఎత్తున టీచర్లు ఆందోళన చేశారు. పిల్లలకు పాఠాలు చెబుతాం, ప్రతిభను కించ పరిస్తే గుణపాఠం కూడా చెబుతామని వారు నినదించారు”అని ముఖ్యమంత్రి అన్నారు.

**అసెంబ్లీకి రాకుండా పబ్జీలా?**

మా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ, కుట్రలు చేసే పార్టీలకు, వ్యక్తులకు కాదు. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసురుతున్నాను. అసెంబ్లీకి వస్తే అడ్డంగా దొరికిపోతారనే వాళ్లు రావటం లేదు. రోడ్డుపై హిట్ అండ్ రన్ తరహాలో వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఏ కుట్రలూ పనిచేయవని డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన వారికి చెబుతున్నాను. పూర్తి పారదర్శకతతో బాధ్యతతో, పూర్తి జవాబు దారీతనంతో నియామకాలు జరిగాయి. విద్యావిధానంలో సంస్కరణలతో పాటు పరీక్షల్లోనూ మరింత పారదర్శకత తీసుకువస్తాం. సిగ్గులేని ఆ పార్టీ అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. బాధ్యత కలిగిన వ్యక్తులు శాసనసభకు వచ్చి డిమాండ్ చేయాలి. రెండున్నర ఏళ్ల నుంచి అసెంబ్లీకి రాని పార్టీని చూడటం నా జీవితంలో ఇదే తొలిసారి. అసెంబ్లీకి రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. అనే నేనుగా నాకు ప్రజలపై పూర్తి బాధ్యత ఉంది. వారికి ఏముందో ప్రజలే చెప్పాలి.”అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**నాలుగురోజుల పాటు ఎపి అసెంబ్లీ సమావేశాలు**

నాలుగు రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరిగింది. ఇందులో సమావేశాల షెడ్యూల్ను ఖరారు చేశారు. మంగళవారం బీసీ రిజర్వేషన్ నివేదిక ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. మొత్తం 9 ఆర్డినెన్స్లను బిల్లుల రూపంలో ప్రవేశపెట్టాలని బీఏసీలో తీర్మానించారు. 19న గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్ 1పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని బీఏసీలో నిశ్చయించారు. సమయంతో సంబంధం లేకుండా అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి సీఎం చంద్రబాబు, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, చీఫ్ విప్ ఆంజనేయులు హాజరయ్యారు.

# డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

**ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా**
**సీలింగ్ చట్టం ఎత్తేశాక మళ్లీ ఎందుకొచ్చింది**
**సిఎం రేవంత్ ఇల్లు జాబితాలో వచ్చాకనే చురుకు**
**పాలనపై పట్టు లేదనడానికి ఇదే పెద్ద నిదర్శనం**
- **మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై హరీష్ ఆగ్రహం**

హైదరాబాద్, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురిచేస్తోందని.. బిఆరఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఎవరి భూమి 22ఎలో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ



ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్ల కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్మెంట్ ఎ‘లాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ఎలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో వి భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ఎ నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కవిషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కవిషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ఫైల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ ప్రొహిబిషన్ లిస్ట్లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్నారు హరీశ్ రావు. వికు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా.. ? స్వయంగా ముఖ్యమంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ముందు అడ్డగోలుగా భూములను 22ఎలో వేయడం, ఆ తర్వాత దాన్ని సరిచేయడానికి జీవోలు తెస్తాం, రివ్యూలు చేస్తాం అని డ్రామాలు ఆడటం ఎందుకు.. తప్పు జరిగినప్పుడు తక్షణమే ఆ భూములను 22ఎ నుంచి తొలగించాలి కానీ.. ఈ రివ్యూల పేరుతో కాలయాపన చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి..? కవిషన్ల కోసమేనా..? అసలు ఈ ప్రాపర్టీలను అందులో ఎవరు పెట్టారు? కవిషన్లు తీసుకుని ఎవరు తొలగిస్తున్నారు..? దీనిపై తక్షణమే విచారణ జరగాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 7, 2023 నుంచి భూములను ప్రొహిబిషన్ లిస్ట్ లో పెట్టిన వివరాలు ప్రభుత్వం వెంటనే వైట్ పేపర్ విడుదల చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలి. అప్పటిలోగా ఈ ఆస్తులన్నింటినీ దాని పరిధి నుంచి మినహాయించాలన్నారు .

## 22ఎ భూముల అప్డేట్లో పొరపాటు జరిగింది

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005‘ 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు భూమిని 22‘ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22‘ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సవిక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం’.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని వివరించారు. న్యాయబద్ధమైనవి ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ అభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తిం చాం. కోర్టు ఆదేశాలను ఆన్లైన్లో సబ్మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కొనసాగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది. రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు.. ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు. గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం. వాళ్లు చేసిన అప్పులు.. దానిని తొలగించడానికి నిధుల సకాలంలో విడుదల చేయడానికి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు.. పేద ల పిల్లల వివాహాలకు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని ప్రభుత్వం భావిస్తుంది. 12 తారీకు స్టే విధించింది.. వచ్చే నెల 9 వరకు అవకాశం ఉన్నప్పటికీ అప్పటి వరకు వెయిట్ చేయకుండా కోర్టులో స్టే తొలగించడానికి ముందుకు పోయాం.. రోడ్ల విద నిరసనలు చేస్తున్న నాయకులకు చెప్తున్న విరు చేసిన జీవోల వల్లే పథకానికి ఈ పరిస్థితి వచ్చింది. అయినా మేము కొనసాగిస్తున్నాం అన్నారు. బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ,మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ,బలహీన వర్గాల నాయకులు ,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొన్ననే ట్యాంక్ బండ్ పక్కన సామాజిక ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ చేసుకున్నామని మంత్రి వివరించారు.

## భోగాపురం ఎయిర్పోర్టుకు తొలి విమానం రాక

(మొదటి పేజీ తరువాయి)

వేదికైందన్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి తొలి ఇండిగో విమానం భోగాపురం విమానాశ్రయానికి చేరుకుందన్నారు. తొలి విమానం రాకతో ఏపీ.. కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఉత్తరాంధ్రకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం.. రాష్ట్రంలో కొత్త అవకాశాలకు బాటలు వేస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలకు మరింత ఊతమిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చరిత్రాత్మక కొత్త ఆరంభమని.. ఉత్తరాంధ్రకు కొత్త గేట్వేగా అవతరించనుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్ర యం ప్రారంభంతో ఏపీ కొత్త శకానికి నాంది పలికిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఏపీ అభివృద్ధి గమ్యానికి కొత్తరెక్కలు: డిప్యూటీ సిఎం**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు తొడుగుతూ భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానసేవలు ప్రారంభం కావడం ఎంతో ఆనందదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. హైదరాబాద్ నుంచి వచ్చిన ఇండిగో విమానం విజయవంతంగా ల్యాండ్ కావడంతో రాష్ట్ర ప్రగతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టంగా ఆవిష్కృతమైందని తెలిపారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరుతో నిర్మితమైన ఈ అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం రవాణా సౌకర్యాల విస్తరణ మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్షలకు నిలువెత్తు రూపమని చెప్పుకొచ్చారు. ఈ విమానాశ్రయం మూలంగా కొత్త పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలు మెరుగుపడి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మరింత విస్తరించాలని పవన్ కోరుకున్నారు.



# రంగారెడ్డి

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే..

# పునరుద్ధరించాలి

**- కాటేదాన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

**- ఆర్ఐ శ్రీవాణికి వినతి పత్రం**



రాజేంద్రనగర్, ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య ) : కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐ శ్రీవాణికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపి పేద కుటుంబాలకు అన్యాయం చేయడం సరికాదన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారంగా మారుతున్న పరిస్థితిని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రారంభంలో రూ.51 వేలుగా ఉన్న సహాయాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచి పేద కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించారని వెంకటేష్ పేర్కొన్నారు. కరోనా వంటి ఆర్థిక సంక్షోభ సమయంలోనూ పథకాన్ని కొనసాగించి పేద కుటుంబాలకు భరోసా కల్పించారని అన్నారు. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని అమలు చేయకుండా పథకాన్నే నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అర్హత ఉన్న అనేక మంది లబ్ధిదారులు పెళ్లిళ్లు పూర్తయినప్పటికీ నెలల తరబడి ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హైకోర్టులో కళ్యాణ లక్ష్మి అంశంపై ప్రభుత్వం సమర్థవంతంగా తన వాదన వినిపించాల్సిన బాధ్యత ఉందని వెంకటేష్ అన్నారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన పథకాన్ని కాపాడేందుకు ప్రభుత్వం న్యాయపోరాటం చేయాలని డిమాండ్ చేశారు. హైదర్‌గూడ డివిజన్ అధ్యక్షులు నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపులను పక్కనపెట్టి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిస్థాయిలో కొనసాగించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, తులం బంగారం హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయరాదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదయ్య, తిరుపతి రెడ్డి, రాము యాదవ్, అక్యం రఘు, రాజేష్ యాదవ్, కార్మిక విభాగం అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, జహీర్ ఖాన్, సరికొండ దుర్గేష్, అశోక్ కుమార్, చిరంజీవి, రవీందర్ యాదవ్, అరుణ రెడ్డి, సరిత, మహేష్, సుగుణమ్మ, ప్రసన్న, మంజుల, పద్మ, పుష్ప, భాగ్యమ్మతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్‌లో లార్వా దోమల ఉత్పత్తి ప్రాంతాల పరిశీలన



సికింద్రాబాద్, ఆగస్టు 17(వార్త వేదిక సూర్య) బౌద్ధనగర్ ప్రాంతంలో లార్వా దోమలు ఉత్పత్తి అయ్యే ప్రదేశాలను బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ గుర్తించి వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా ప్రాంతంలో లార్వా దోమల పరిస్థితిపై పరిశీలన నిర్వహించి, దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల లార్వా వృద్ధి చెందకుండా +ఎవీజ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సూపర్వైజర్ అజయ్, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

**బిఆర్ఎస్ యువ నాయకులు - తీగుళ్ళ కిషోర్ గౌడ్**

సికింద్రాబాద్, ఆగస్టు 17(వార్త వేదిక సూర్య)



సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తీగుళ్ళ కిషోర్ గౌడ్ డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి పథకంపై నామలగుండు బిఆర్ఎస్ పార్టీ నుంచి చిలకలగూడ గాంధీ విగ్రహం వంకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ గౌడ్ మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిందని, అలాంటి సంక్షేమ పథకాలను నిలిపివేయడం వల్ల పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంది నారాయణ, మంద జగన్, మాజీ కార్పొరేటర్లు కంది శైలజ, డాక్టర్ హేమ సామల, లింగాని లక్ష్మీ ప్రసన్న శ్రీనివాస్, రాసూరి సునీత, స్మితా గౌడ్, రసూల్‌పుర సత్తన్న, నారాయణ, చింతకింది మల్లేష్, పాక సాయి, ఉండింటి సచిన్, జింకల మల్లేష్, యాద క్రాంతి నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాలి



**పేదల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ మొయినాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ధర్నా**

మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 17 (వార్తావదిక సూర్య) బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు, మహేశ్వరం నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి ఆదేశాల మేరకు, కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మొయినాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ గారి హయాంలో పేదింటి ఆడబిడ్డల పెళ్లికి అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఆ హామీని నెరవేర్చకపోగా.. ఇప్పుడు పేదల కోసం అమలవుతున్న పథకాన్ని కూడా ఆపే పరిస్థితి తీసుకురావడం దుర్మార్గమని అన్నారు.

ఈ పథకానికి సంబంధించి హైకోర్టులో కేసు విచారణ జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వం సరైన సమయంలో కౌంటర్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నించేలా ఉందన్నారు. కోర్టులో బలమైన వాదనలు వినిపించి పథకాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చిందని, అందులో కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని లికొంపల్లి అనంత రెడ్డి అన్నారు. పేదల ఆడబిడ్డల పెళ్లికి అండగా నిలిచే ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసి, కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు.తులం బంగారం హామీ ఏమైంది

ఉన్న కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌ను ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు పేదల సంక్షేమంతో చెలగాటం ఆడితే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరు" అని మొయినాబాద్ మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులందరికీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.పేదల సంక్షేమ పథకాలను కాపాడే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు.కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌ను కొనసాగించాల్సిందే.. పేదల ఆడబిడ్డలకు న్యాయం చేయాల్సిందే.



## కల్యాణలక్ష్మి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను అడ్డుకోవాలి

**- మణికొండ, నెక్నంపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల నిరసన**


రాజేంద్రనగర్, ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య ) : పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచే ఉద్దేశంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో మంది పేద కుటుంబాలకు భరోసాగా నిలిచాయని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని వారు ఆరోపించారు. కల్యాణలక్ష్మి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శిం చారు. హైకోర్టులో ప్రభుత్వం తరఫున కౌంటర్ దాఖలు చేయకపోవడం, అనంతరం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ పేదల సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. కే.సి.ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా రద్దు చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ మణికొండ, నెక్నంపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు, పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు గండిపేట మండల అధికారి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సుమనళిని, సుమన్, షకీలా రెడ్డి, రేఖ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రైత భారతదేశాన్ని నిర్మించుకుందాం..

**వరల్డ్ మిషన్ సొసైటీ ప్రతినిధులు దుండు దినేష్ కుమార్.. ఓబుల్ రెడ్డి..**

**విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన..**

మొయినాబాద్.. ఆగస్టు 17 (వార్తా వేదిక సూర్య )



ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ రైతు దేశాన్ని నిర్మించుకుందామని ఏ ఎస్ ఈ జెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దినేష్ కుమార్ ఓబుల్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారము మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఏ ఎస్ ఈ జెడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి విర్ధాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమం కళాశాల డీన్ డాక్టర్ .పద్మజ. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటాచలం లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాష దేశము సాంస్కృతులకు అతీతంగా పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమన్నారు స్వయంగా శుభ్రత కార్యక్రమంలో మనందరం పాటించే ప్లాస్టిక్కు దినదినం తగ్గించుకుంటూ వస్తే పూర్తిగా నిర్మించవచ్చునని పేర్కొన్నారు అనంతరం వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ యూనివర్సిటీ విద్యార్థులు పర్యావరణ సంస్థ ఏ ఎస్ ఈ జెడ్ వాలంటీర్లు అవగాహన లో పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 175 దేశాల్లో యువతను పర్యావరణ పరిరక్షణ సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తుందని ప్రతినిధులుతెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు పునర్వినియోగ సంచులు బాటిల్లు ఉపయోగించడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజలు తమ వంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో వాలంటీర్లు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



## శతాబ్ది యువ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**యువతలో దేశభక్తి.. జాతీయ భావన.. సేవా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం**

రాజేంద్రనగర్, ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య ) : ఆగస్టు 23, 2026న పయనీర్ కాన్సెప్ట్ స్కూల్ జరగనున్న శతాబ్ది యువ సమ్మేళనం సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. యువతలో దేశభక్తి, జాతీయ భావన, సేవా స్ఫూర్తిని పెంపొందించడమే శతాబ్ది యువ సమ్మేళనం ప్రధాన లక్ష్యమని తెలిపారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువశక్తి దేశ నిర్మాణానికి అఖండ శక్తి అని పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఆగస్టు 23న జరగనున్న శతాబ్ది యువ సమ్మేళనాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.

## ఉప్పుగడ్డ తండా సమీపంలోని డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలి



**కాలుష్యం, దుర్వాసనతో ఆరోగ్యానికి ముప్పు: గ్రామస్తుల ఆందోళన**

మహేశ్వరం, ఆగస్టు 17: వార్త వేదిక సూర్య ఉప్పుగడ్డ తండా సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే మరో ప్రాంతానికి తరలించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 461లో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేశారు. తండాకు అర కిలోమీటర్ దూరం కూడా లేకుండా ఉండటంతో చెత్త, దుర్వాసన, కాలుష్యం కారణంగా స్థానికుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ముందస్తు పరిశీలన లేకుండా ఏర్పాటు: గ్రామస్తులు

డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ముందు స్థల పరిస్థితులను పూర్తిగా పరిశీలించాల్సి ఉన్నప్పటికీ, తండాకు ఇంత సమీపంలో ఏర్పాటు చేయడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నించారు.

ఈ విషయంపై గతంలోనే ఎమ్మార్వో, ఆర్డీవోలకు గ్రామస్తులంతా కలిసి లేఖలు ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ సమస్యను పరిష్కరించకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు.

డంపింగ్ యార్డ్ విషయం తెలిసిన వెంటనే స్థానిక సర్పంచ్ మునగపాటి నవీన్ దృష్టికి కూడా తీసుకెళ్లామని వారు పేర్కొన్నారు.

ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్‌ను మరోచోటికి తరలించాలని గ్రామస్తులు కోరారు. డంపింగ్ యార్డ్‌ను తరలించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తండాకు సమీపంలో డంపింగ్ యార్డ్‌ను కొనసాగించనివ్వబోమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప్పుగడ్డ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్, ఉపసర్పంచ్ మోహన్ నాయక్, వార్డు సభ్యులు రవీందర్, సరిత, శ్రీను, పరమేష్, శివ, గ్రామస్తులు సురేష్, రవీందర్, శంకర్, కృష్ణ, నందు, మున్నా, రవి, సిద్ధు, గిరి, వినోద్, వెంకటేష్, రమేష్‌తో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 90
మంగళవారం 18 ఆగష్టు 2026



## భక్తిశ్రద్ధలతో నాగదేవతను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, ఆగస్టు 17(వార్త వేదిక సూర్య)

శ్రావణమాస నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మోండా మార్కెట్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక డివిజన్ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ లాక్ టవర్ వద్ద ఉన్న నాగదేవత ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ నాగదేవత అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు కొనసాగించాలి

నల్లగొండ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో డబ్బులు తీసుకొని అనర్హులకు ఇండ్లు కేటాయించారు

బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 17 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి అర్హులకు కేటాయించాలని. బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ పి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,నోముల భరత్ కుమార్ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టర్ కార్యాలయం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ధర్నా చేపట్టారు. మెమోరాండం సమర్పించడానికి కలెక్టర్ వద్దకు పోలీసులు అనుమతించకపోవడం తో జెసి మెమోరాండం స్వీకరించడానికి రాగా నాయకులు ఇవ్వడానికి నిరాకరించారు.పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎట్టకేలకు గ్రీవెన్స్ లో కలెక్టర్ వద్దకు అనుమతి ఇవ్వడం తో అక్కడ కలెక్టర్ కు మెమోరాండం అందజేశారు. అనంతరం కలెక్టర్ తో ఛాంబర్ లో.. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ భేటీ అయ్యారు.నల్లగొండ డబుల్ బెడ్ రూమ్ ల కేటాంపు లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పతకాలు కొనసాగించాలని అన్నారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయడానికి పూనుకున్నదని, ఈ పథకాలపై కోర్టులో కేసు ఉన్నది అని తెలియదా, కావాలనే సరైన వాదనలు వినిపించకుండా కోర్టులో వ్యతిరేక తీర్పు వచ్చే విధంగా రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారని, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అని తెలిసినప్పటికీ పథకాలను నీరుగార్చటానికి ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు.

నల్లగొండ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో డబ్బులు తీసుకొని అనర్హులకు ఇండ్లు కేటాయించారని వీటిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

ట్రైకార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రామచంద్రు నాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ నగర /మండల పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,దేప వెంకట్ రెడ్డి ఐతగొని యాదయ్య, రావుల శ్రీనివాస రెడ్డి, కార్పొరేటర్లు పెటిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కుందూరు ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా,దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, దండంపల్లి సత్తయ్య,కందుల లక్ష్మయ్య, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, రంజిత్,వజ్జే శ్రీనివాస్ జహంగీర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్య లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకం దారుల జెండా ఆవిష్కరణ

చౌటుప్పల, ఆగస్టు 17 వార్తా వేదిక సూర్య



గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంకిరెడ్డి గూడెం గ్రామంలో జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం హాజరై మాట్లాడుతూ సంగం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 30 సంవత్సరాల వార్షికోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని గత 30 సంవత్సరాలుగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పోరాటాలు వచ్చినటువంటి ఫలితాలు ఇంకా రావాల్సినటువంటి హక్కులను ఈ నెల 22 23 24 తేదీలలో సంఘం రాష్ట్ర 4 వ మహాసభలలో అన్ని సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు సంఘం జెండాను మండల అధ్యక్షులు భీమన బాలరాజ్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు బెడద మల్లేశం బెడద జంగయ్య రమేష్ బర్మా బిక్షపతి శ్రీశైలం వెంకటేశం గొరిగే పరుశురాం బెడద అంజయ్య సొప్పరి నరసింహ సువర్ణ కవిత పల్సం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయొద్దు



కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మూసాపేటలో బీఆర్ఎస్ ఆందోళన

తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ..

గాంధీ విగ్రహానికి లేఖ అందజేత

కూకట్‌పల్లి, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య) :

పేద ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మూసాపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు. మూసాపేట లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలపై పునరాలోచించాలని కోరుతూ గాంధీ విగ్రహానికి లేఖను అందజేశారు.

పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి అండ: తూము శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ"ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారు. ఈ పథకాలు లక్షలాది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాయి" అని అన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొన్నారు. ప్రజాదరణ పొందిన సంక్షేమ పథకాలను రాజకీయ కక్షతో పక్కన పెట్టడం లేదా రద్దు చేయాలని చూడటం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం గతంలో అమలులో ఉన్న ప్రజా సంక్షేమ పథకాలను రద్దు చేయాలని ప్రయత్నించడం ప్రజావ్యతిరేక చర్య అని శ్రావణ్ కుమార్ విమర్శించారు. పేదల సంక్షేమానికి విఘాతం కలిగించే నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాబు రావు, మల్లేష్, గరిగె తుకారాం, తూము మనోజ్, పవన్ రెడ్డి, రవీందర్, ఈశ్వర్, జైరాజ్, అరుణ్, గరిగె కృష్ణ, అర్జున్, వీరాచారి, జిల్లా అక్షయ్, కర్క నిఖిల్, అశోక్, ప్రదీప్ యాదవ్, సిద్దార్థ్, గిరీష్ తదితరులతో పాటు మహిళా నాయకులు శ్యామల, హరిత, పద్మ, శాంత, రమాదేవి, అనురాధ, ఉమా, సంధ్య, శిరీష, శివలీల తదితరులు పాల్గొన్నారు.

## డ్రా లో ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను తొలగించడానికి కారణాలు తెలుపాలని అడిగితే అరెస్టులా : సిపిఎం





నల్లగొండ బ్యూరో, ఆగస్టు 17 (వార్తా వేదిక సూర్య )



2023 లో డ్రా పద్ధతిలో ఎంపికైన 431 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులలో సుమారు 60 మందిని తొలగించడానికి కారణాలు అడిగితే అరెస్టులు చేయడమే ప్రజా పాలనా? అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ అన్నారు. సోమవారం ఆగస్టు 15 న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ సందర్భంలో పేర్లు తొలగించిన వారు ఇతర ఎలాంటి సమస్యలు ఉన్నా సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి రమ్మని చెప్పిన నేపథ్యంలో లబ్ధిదారులు తాసిల్దార్ కార్యాలయానికి రావడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయంలో లేకపోవడంతో వచ్చేవరకు అక్కడే ఉంటామని లబ్ధిదారులతో కలిసి సిపిఎం నాయకులు తాసిల్దార్ కార్యాలయంలో బైటాయించడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయానికి రాకుండా తొలగించడానికి కారణాలు తెలుపలేక పోలీసులను పిలిచి అక్రమంగా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు చేస్తున్న సందర్భంలో లబ్ధిదారులు పోలీసు వాహనానికి అడ్డగించారు. లబ్ధిదారులను చెదరగొడుతూ నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. 2023 లో అర్హుల జాబితాలో ఉన్న లబ్ధిదారులను తొలగించడానికి గల కారణాలు అడగడానికి వెళితే సమాధానం చెప్పలేక ఆఫీస్ కి రాకుండా పోలీసులతో అరెస్టు చేయించడం ప్రజాపాలనలో రాక్షస రాజ్యం నడుస్తుంది అనడానికి ఇదే సాక్ష్యం అని అన్నారు. నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 ఇండ్లను ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని అనేక రూపాలలో ఆందోళన చేసిన ఫలితంగా మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించి 2025 నవంబర్లో లబ్ధిదారులను మరొకసారి అధికారులు విచారణ చేసి గతంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన 421 మంది పూర్తిస్థాయి అర్హులని వారికే ఇస్తామని ప్రకటించారు. ఆగస్టు 13 తేదీన కూడా మేయర్ ఆర్డిఓ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సందర్శించి గతంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన వారికె పంపిణీ చేస్తున్నామని పత్రికాముఖంగా ప్రకటించారు. కానీ పంపిణీ సందర్భంలో సుమారు 60 మంది లబ్ధిదారులను తొలగించారు. తొలగించడానికి గల కారణాలను తెలుపాలని అడగడానికి తహసిల్దార్ కార్యాలయానికి వెళితే అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అది తహసిల్దార్ కార్యాలయమా? కాంగ్రెస్ పార్టీ కార్యాలయమాఅని ప్రశ్నించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా పనిచేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో తొలగించిన లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు అందే వరకు సిపిఎం పోరాడుతూనే ఉంటుందని అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ సభ్యులు గంజి రాజేష్, పగిల్లా జయమ్మ, మధుసూదన్, రాధ, రహీమున్నీస బేగం, కాపర్తి ధనమ్మ, పసుపుల సంధ్య, పుట్ట బత్తుల పావని, నల్లబోతు కవిత, గుంటి నాగలక్ష్మి, మేకల కల్పన తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ

## కేపీహెచ్‌బీలో వృద్ధుడు అదృశ్యం..

కుటుంబంలో ఆందోళన

ఇంట్లో లేఖ, సెల్‌ఫోన్ వదిలి వెళ్లిన 72 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగి

కూకట్‌పల్లి, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య) :



కేపీహెచ్‌బీ కాలనీలో 72 ఏళ్ల వృద్ధుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళనకు గురిచేసింది. కుటుంబ సభ్యుల మధ్య స్వల్ప విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన వృద్ధుడు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నంకు చెందిన తేజమూర్తుల ఆనందరావు (72) తన కుమారుడు హర్షవర్ధన్ కుటుంబంతో కలిసి గత ఏడాది కాలంగా కేపీహెచ్‌బీ కాలనీలోని వెర్టెక్స్ సద్గురు కృప అపార్ట్‌మెంట్స్‌లో నివసిస్తున్నారు. ఆనందరావు రిటైర్డ్ ఉద్యోగి. ఈ మేరకు ఆగస్టు 16న సాయంత్రం 5:10 గంటల సమయంలో హర్షవర్ధన్ పని నిమిత్తం బయటకు వెళ్లారు. తిరిగి రాత్రి 7:30 గంటలకు ఇంటికి చేరుకున్న సమయంలో తండ్రి ఆనందరావు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఇంట్లో పరిశీలించగా ఆనందరావు తన మొబైల్ ఫోన్‌తో పాటు ఓ లేఖను వదిలి వెళ్లినట్లు గుర్తించారు. ఆ లేఖలో తాను ఇంటి నుంచి వెళ్లిపోతున్నానని, తన కోసం వెతకవద్దని, పోలీసులకు ఫిర్యాదు చేయవద్దని, తిరిగి ఇంటికి రానని పేర్కొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆనందరావు ఆచూకీ లభించలేదు. దీంతో కుమారుడు హర్షవర్ధన్ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలి

అసిస్టెంట్ జిల్లా కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డికి వినతి పత్రం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 17 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నాయకులు రవి, జగన్, వంశీ వర్ధన్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ జిల్లా కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో హైస్కూల్ విభాగంలో 7 మంది ఉపాధ్యాయులు, ప్రైమరీ విభాగంలో 6 మంది ఉపాధ్యాయుల కొరత ఉందని నాయకులు తెలిపారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో పూర్తిస్థాయిలో బోధన అందక వారి చదువుకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఇప్పటికే విజ్ఞప్తి చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని వారు కోరారు.

వినతి పత్రాన్ని స్వీకరించిన అసిస్టెంట్ జిల్లా కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి సమస్యపై సంబంధిత డి.ఇ.ఓ కి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డి.ఇ.ఓ సుసీందర్ రావు స్పందిస్తూ సమస్యను పరిశీలించి, ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు కల్పించే వరకు తమ తరఫున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు రవి, జగన్, వంశీ వర్ధన్ తెలిపారు.

# ఈ పేదవాళ్ల ఇల్లే మీకు కావాల్సి వచ్చిందా..?

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమగ్ర విచారణ జరిపించాలి

అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి

ఆర్ఎస్ఎస్పి ప్రవీణ్ కుమార్

నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిపిఎం నాయకులను పరామర్శించి, సంఘీభావం ప్రకటించిన.. ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ కంచర్ల భూపాల్ రెడ్డి నోముల భగత్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 17 (వార్తా వేదిక సూర్య )




నల్లగొండలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో తీవ్ర అక్రమాలకు పాల్పడి, డబ్బులు తీసుకొని అనర్హులను జాబితాలో చేర్చి అర్హులకు తీవ్ర అన్యాయం చేసిన విషయమై సిపిఎం నాయకులు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు సలీం, సత్తయ్య తదితరులను పోలీసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి అక్రమంగా నిర్బంధించిన విషయము తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకుని సిపిఎం నాయకులు సలీం సత్తయ్య తదితరులు పరామర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఆర్ఎస్ఎస్పి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పేదలకు న్యాయం చేయమని వచ్చిన నాయకులను అక్రమంగా నిర్బంధించటమేటని వీలైతే ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకునేది పోయి వారి తరపున ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేయడం శోచనీయమని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీకు ఆస్తులు బాగా కూడా పెట్టుకుని ఉన్నారు. ఈ పేదవాళ్ల ఇల్లే మీకు కావాల్సి వచ్చిందా అని ప్రశ్నించారు. అక్రమాలు జరగకుండా సక్రమంగా పంపిణీ చేస్తే ఆందోళన చేయాల్సిన అవసరం ఉండేది కాదు కదా అని పోలీసులను ఉద్దేశించి అన్నారు. ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమగ్ర విచారణ జరిపించి అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రైకార్ మాజీ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్ రెడ్డి బాణావత్ దీప్లా, దండంపెల్లి సత్తయ్య, రంజిత్, అల్లి శివశంకర్, నర్రా నిర్మల తదితరులు వెంట ఉన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# నాగర్‌కర్నూల్



## 50 సంవత్సరాలు దాటిన గొర్ల కాపరులకు పెన్షన్ ఇవ్వాలి...

### గొర్రెల మేకల పెంపకార్ల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ

ఆగస్ట్ 17, బొమ్మలరామారం..

50 సంవత్సరాలు దాటిన గొర్ల కాపరులకు ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బొమ్మలరామారంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ రాష్ట్ర మహాసభ ఆగస్టు 22, 23, 24 తేదీలలో చెంగిచెర్లలో జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా నిర్వహించే 4 వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగచెర్ల లో నిర్వహిస్తున్నామని అన్నారు. 1995 సంవత్సరంలో సంఘం ఏర్పడిందని, వాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు చేసి, ముఖ్యంగా తుమ్మ చెట్లపై గొర్ల కాపరులకు హక్కు కల్పించే 1016 జీవో, మేతకు ప్రభుత్వ భూములు కేటాయించాలని 559 జీవో సాధించినట్లు తెలిపారు. గొర్రెలకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు కృషి చేసిందన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో గొల్ల, కురుమ యువతకు గొర్ల ఫామ్ షెడ్, గొర్రెల కొనుగోలు కోసం నేషనల్ లైవ్ స్టాక్ లో ప్రత్యేకంగా రాయితీ కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుడుమ శ్రీశైలం, పి ఏ సి ఎస్ చైర్మన్ గుదే బాల నరసింహ, జింపిఎస్ ఉపాధ్యక్షులు మోటి రమేష్, జిల్లా మల్లేష్, బొమ్మలరామారం సొసైటీ అధ్యక్షులు రాసాల ప్రవీణ్, దండ బోయిన కొండలు, మోటే కుమార్, అంజయ్య, యాదగిరి, చీర్ల కనకయ్య, బండ సంతోష్, బుడుమ మల్లేష్, చీర్ల బాల్ రాజ్, గొర్ల కాపరులు లు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి,

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,

నాగర్ కర్నూల్ ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.చెన్నయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ఎప్పటికప్పుడు పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కరించిన అనంతరం ఆ సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదుదారునికి తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలని ఆదేశించారు.

ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలోకి రాని పక్షంలో, దరఖాస్తును సంబంధిత శాఖకు లేఖ ద్వారా పంపించి, ఆ విషయాన్ని ఫిర్యాదుదారునికి తెలియజేయాలని సూచించారు. ఏదైనా సమస్యను నిబంధనల ప్రకారం పరిష్కరించడం సాధ్యం కాకపోతే, ఆ విషయాన్ని స్పష్టంగా ఫిర్యాదుదారునికి తెలియజేయాలని, అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అంతేతప్ప దరఖాస్తులను తమ వద్ద పెండింగ్‌లో ఉంచకూడదని స్పష్టం చేశారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి కార్యాలయం, నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులకు కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 36 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 20 మండలాల పరిధిలో తొలిరోజు నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి





### ఎఐఎస్ఎఫ్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య ):

నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ టౌన్ అధ్యక్షుడు కేతా సంతోష్ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌జీ సర్‌ను కలిసి విద్యార్థుల సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరారు.

పాఠశాలను సందర్శించిన ఎఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో మాట్లాడి, వారి నుంచి పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం నాణ్యత, భోజనం తయారీ మరియు పంపిణీలో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వాష్‌రూమ్‌ల నిర్వహణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యమైనదిగా, పరిశుభ్రంగా, ఆరోగ్యకరమైనదిగా ఉండేలా సంబంధిత అధికారులు మరియు పాఠశాల యాజమాన్యం నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. భోజనం తయారుచేసే ప్రదేశంలో పరిశుభ్రత పాటించడం, విద్యార్థులకు భోజనం అందించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని సూచించారు.

అదేవిధంగా బాలురకు సరైన వాష్‌రూమ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతకు వాష్‌రూమ్‌లు ఎంతో ముఖ్యమైనవని, వాటిని శుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన నీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ కల్పించాలని కోరారు.

విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా పాఠశాలలో మౌలిక వసతులను క్రమంగా మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు

విద్యార్థుల సమస్యలను ప్రధానోపాధ్యాయులు రామ్‌జీ సర్ సానుకూలంగా విని, పాఠశాలలో ఉన్న సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యల విషయంలో సూచించిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎఐఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షుడు కేతా సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన తాగునీరు, సరైన పారిశుద్ధ్య సదుపాయాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను తనిఖీ చేసి, సమస్యలను గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గణేష్, ఆకాష్, జగన్, ఉదయ్, జ్ఞానేశ్వర్, మధు, శరత్, యోగి, శ్రీవర్ధన్, భాను, పరమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఆరు కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

ఆగస్టు17 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

వనపర్తి జిల్లాలోని 10 మండలాల్లో ఓటర్ల సంఖ్య తగ్గగా, వనపర్తి మండలంలో అత్యధికంగా 20,806 మంది తగ్గారు. ఘన్పూర్లో 2,696, పెబ్బేరులో 4,925 మంది ఓటర్లు తగ్గినట్లు వెల్లడైంది. పోలింగ్ కేంద్రాల సంఖ్య 316 నుంచి 322కు పెరగగా, వనపర్తి, పెద్దమందడి, శ్రీరంగాపూర్, రేవల్లి, యెద్దుల మండలాల్లో ఆరు కొత్త కేంద్రాలు ఏర్పాటు చేశారు. ముసాయిదా జాబితాలో పేరు లేని వారు సెప్టెంబర్ 16లోపు దరఖాస్తు చేసుకోవచ్చు

## పాలిటెక్నిక్ విలీనం వద్దని డిమాండ్

ఆగస్టు17వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



పాలిటెక్నిక్ విద్యను స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ఇన్నోవేటివ్స్ (శక్తి)లో విలీనం చేయవద్దని పెబ్బేరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది డిమాండ్ చేశారు. భోజన విరామ సమయంలో కళాశాల ఆవరణలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బహుసాంకేతిక విద్యను ప్రత్యేకంగా కొనసాగించాలని, విలీనం చేస్తే సాంకేతిక విద్యకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎస్ఐఆర్‌లో భాగంగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సోమవారం విడుదల చేశారు.

నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 910 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రకటించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హమైన లేదా నిబంధనలకు విరుద్ధంగా నమోదైన ఓటర్ల వివరాలను గుర్తించి సరిచేయడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం, పారదర్శకత, విశ్వసనీయతను పెంచే విధంగా సవరణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.

జిల్లాలో జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు బూత్ స్థాయి అధికారులు బీఎల్‌ఓలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరించినట్లు, ప్రస్తుత ఓటర్ల జాబితా ఆధారంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందజేసి వివరాలను నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

బీఎల్‌ఓలు సేకరించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి, ఎన్యూమరేషన్ ఫారాలు, క్షేత్రస్థాయి పరిశీలన, అందుబాటులో ఉన్న సమాచారాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను రూపొందించినట్లు తెలిపారు.

ఎస్ఐఆర్‌లో భాగంగా ప్రస్తుత ఓటర్ల వివరాలను 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను కూడా నిర్వహించినట్లు, కుటుంబ సంబంధాలు, చిరునామాలు, ఇతర సంబంధిత సమాచారాన్ని పరిశీలించి ప్రస్తుత వివరాలతో సరిపోల్చినట్లు కలెక్టర్ తెలిపారు.

2026 జూన్ 10 నాటికి నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 880 పోలింగ్ కేంద్రాల్లో 7,31,632 మంది ఓటర్లు నమోదై ఉన్నారని కలెక్టర్ తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణతో వాటి సంఖ్య 910కి పెరిగిందని, ఆగస్టు 17న విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,18,592 మంది ఓటర్లు ఉన్నట్లు, 3,11,395 మంది పురుష ఓటర్లు, 3,07,182 మంది మహిళా ఓటర్లు, 15 మంది ఇతరులు,



579 సర్వీస్ ఓటర్లు ఉన్నాయని తెలిపారు

ఎస్ఐఆర్ సందర్భంగా 22,669 మంది ఓటర్లు మరణించినట్లు బీఎల్‌ఓల క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించి అధికారికంగా నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే 18,260 మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదని, మరో 20,396 మంది ఓటర్లు రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు లేదా నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఇతర అసెంబ్లీ నియోజకవర్గాలకు తమ ఓటు నమోదును మార్చుకున్నట్లు పరిశీలనలో వెల్లడైందని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై 2026 ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై వచ్చే క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించిన అనంతరం 2026 అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ తెలిపారు.

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఓటరూ తమ పేరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, పేరు మాత్రమే కాకుండా ఓటరు పేరు, తండ్రి/భర్త పేరు, వయస్సు, లింగం, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో కూడా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు.

కుటుంబంలోని అర్హులైన ప్రతి సభ్యుడి పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అర్హత ఉన్నప్పటికీ పేరు లేకపోతే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వివరాల్లో తప్పులు ఉంటే నిర్ణీత విధానంలో సవరణకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అర్హత ఉన్నప్పటికీ పేరు డ్రాఫ్ట్ జాబితాలో లేని వారు నిర్ణీత గడువులోగా క్లెయిమ్ దాఖలు చేసుకోవాలని, జాబితాలోని ఏదైనా నమోదుపై అభ్యంతరం ఉన్న వారు నిబంధనల ప్రకారం అభ్యంతరం దాఖలు చేయవచ్చని, చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తులు సమర్పించాలని ప్రజలను కోరారు.

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలోని ఏదైనా నమోదుపై అభ్యంతరం వచ్చినప్పుడు సంబంధిత వ్యక్తులకు ఎన్నికల నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. నోటీసులు అందుకున్న వారు తమ అర్హతకు సంబంధించిన వివరాలు, అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. సమర్పించిన ఆధారాలను నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేయడంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల, క్లెయిమ్స్, అభ్యంతరాల గడువు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

అర్హులైన ఓటర్ల పేర్లు డ్రాఫ్ట్ జాబితాలో లేకపోతే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా క్లెయిమ్ దాఖలు చేసేలా సహకరించాలని కోరారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పక్షపాతం లేకుండా పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందేలా చూడటంతో పాటు, ఓటర్ల జాబితా విశ్వసనీయతను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అని కలెక్టర్ అన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.

నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించిన అనంతరం తుది ఓటర్ల జాబితాను రూపొందిస్తామని జిల్లా ఎన్నికల అధికారిడ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు.


ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, ఎన్నికల డిటీ కల్పన, భారతీయ జనతా పార్టీ తరపున నాగేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ తరపున, ఎండి హబీబ్, రాజేందర్, చింతల రాజ్ గోపాల్, వైయస్సార్సీపి నుండి ఎండి హుస్సేన్, టిడిపి పార్టీ నుండి డి బాలకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా నరసింహ, విష్ణు, సిపిఎం పార్టీ తరపున పర్వతాలు, అశోక్, తదితరులు ఉన్నారు.

# ప్రధానిలో పుట్టిన భయానికి నిదర్శనమే దిమాగీ నక్సల్స్ వ్యాఖ్య

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ విమర్శ

నాగర్ కర్నూల్ ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవులు గౌడ్ జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్ మర్యాద వెంకటయ్య పట్టణ నాయకులు కొత్త రామసాయితో కలిసి ఆయన మాట్లాడారు ఒకపక్క భారత పార్లమెంట్లో ఇక నక్సల్స్ లేరు భారత్లో అని దేశ హోమ్ మినిస్టర్ చెప్తా ఉంటే ప్రధానమంత్రి ఎర్రకోట సాక్షిగా దిమాగి నక్సల్స్ అంటే నక్సల్స్ ఆలోచన పరులు అని కొత్త పదాలు పలకడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఆగస్టు 6 నుండి 14వ తేదీ వరకు జిల్లాలోని కొల్లాపూర్ నాగర్ కర్నూల్ కల్వకుర్తి అచ్చంపేట నియోజకవర్గాల్లో నిర్వహించిన పాదయాత్రల వివరాలను ఆయన వివరించారు 2014 నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వా అనేక




హామీలు ఇచ్చిందని అందులో ఒకటి కూడా అమలు చేయలేదని ఆయన తెలియజేశారు ప్రతి పేదవాడు అకౌంట్లో 15 లక్షలు వేస్తామన్నా హామీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తావా అన్న హామీ డిజిలో వంట గ్యాస్ పెట్రోలు నిత్యవసర సరుకుల ధరలు అన్ని తగ్గిస్తావని దాన్ని రెండు మూడు రెట్లు పెంచారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు అంబానీ ఆదాని కుటుంబాలకు లాభం చేకూర్చే రకంగా దేశాన్ని నడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మాట్లాడిన వ్యక్తులపై దేశద్రోహం రాజ్య ద్రోహం కేసులు పెడుతూ ప్రజలను కులం మతం పేరుతో విడదీసి పాలిస్తున్నారని ఆయన విమర్శించారు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయుటలో కాంగ్రెస్ క్షమించలేని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు ప్రజలు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు మహాలక్ష్మి స్కీము అమలు తదితర అంశాలపై తీవ్రత భక్తులతో ఉన్న ఆయన తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వ హామీలు నెరవేర్చకంగా త్వరలో సిపిఐ పాదయాత్రలో వచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనుందని ఆయన తెలియజేశారు వచ్చే నెల ఒకటి సెప్టెంబర్ ఒకటో తేదీన చలో ఢిల్లీ పేరుతో బద్లావు జరూరి హై మార్పు కావాలి అనే నినాదంతో లక్షలాది మందితో ఢిల్లీలో రామ్ లీలా మైదానం బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఫయాజ్ తెలిపారు తొమ్మిది రోజులపాటు జిల్లా వ్యాప్తంగా జరిగిన పాదయాత్రలో సహకరించిన జిల్లా ప్రజానీకానికి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో సిపిఐ ప్రజా పోరాటాల పై చేసే అన్ని రకాల ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు

వెంటనే పూర్తి చేయాలని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని ఆయన కోరిక జిల్లాలో లభించే పొడి సరుకులు నిర్మించాలన్నారు జిల్లాకు 5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి జిల్లా సమగ్ర అభివృద్ధికై కృషి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై ఉందని ఆయన గుర్తు చేశారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 90
మంగళవారం 18 ఆగష్టు 2026



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి : ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 17(వార్త వేదిక సూర్య ):

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భూత్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. నిరుపేద ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో గొప్పవని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందాయని, ఆడపిల్లల పెళ్లిళ్ల సమయంలో పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం అదనంగా ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఉన్న పథకాన్నే పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. దేవరకద్ర నియోజకవర్గంలోనే సుమారు 9 వేల మంది ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశామని ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. పేద కుటుంబాలకు అండగా నిలిచే ఈ పథకాలను మరింత బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండల స్థాయి ప్రజావాణి.. 6 అర్జీల స్వీకరణ..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 17(వార్త వేదిక సూర్య ):




నవాబుపేట ఎంపీపీ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 6 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఇందులో ఆదాయానికి సంబంధించి 5, హౌసింగ్‌కు సంబంధించి 1 అర్జీ అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎంఆర్ఓ సురేష్, ఎంఈఓ నాగ్యా నాయక్, ఎంపీఓ భద్రు నాయక్ , ఎంఏఓ కృష్ణ కిషోర్, మెడికల్ ఆఫీసర్ డా. శ్రీజ, వీఏఎస్ డా. దివ్య భారతి, ఏఈ ఎలక్ట్రిసిటీ సంతోష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పారిజాత, వెంకటేశ్వరమ్మ, హాస్టల్ సంక్షేమ అధికారులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, బందెమ్మ, ఏపీఎం శ్రీహరి, ఏపీఓ జ్యోతి, ఏఈ ఎంబీ మహేష్, ఏఈ ఇంట్రా నవీన్ కుమార్, ఏఈ ఐబీ హేమ, ఏఈ హౌసింగ్ ఖాజా మొయినుద్దీన్, ఏఈ ఆర్అండ్‌బీ అల్తాఫ్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే పబ్లిక్ హెల్త్ నర్సు అధికారి ఎం. బాలమణి, హెల్త్ సూపర్‌వైజర్ విజయ, ఏఎన్ఎం శారద, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, సరోజ, ఎక్సైజ్ కానిస్టేబుల్ సత్యం, గోవింద్ రెడ్డి, సీనియర్ వనజ, జేఏలు దివ్య, మారుతీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ డిమాండ్లపై టీఎంఆర్పీఎస్ వినతి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య ):

తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు పలు ప్రజా సంక్షేమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ టీఎంఆర్పీఎస్ నాయకులు సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా టీఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరసినోళ్ల బాలరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ, సామాజిక వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమ డిమాండ్లపై అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.12 లక్షల లి'అంబేద్కర్ అభయహస్తం'లి పథకాన్ని వెంటనే అమలు చేయాలి.

వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు హామీ ఇచ్చిన సామాజిక భద్రతా పింఛన్లను వెంటనే మంజూరు చేయాలి.

విద్యా హక్కు చట్టం--2009ను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు, కంపెనీల్లో రిజర్వేషన్లు కల్పించాలి.

మాదిగ దండోరా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి.

పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పూర్తి హక్కులు, సౌకర్యాలు కల్పించాలి.

ఎస్సీలకు కేటాయించిన లావణి (అసైన్డ్) భూములను పూర్తి పట్టా భూములుగా మార్చాలి.

చెప్పులు కుట్టే, డప్పు కొట్టే కళాకారులకు నెలకు రూ.5,000 చొప్పున భృతి/పింఛన్ మంజూరు చేయాలి.

ఈ కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోడుపర్తి రాములు మాదిగ, నాయకులు బోయపల్లి నరసింహులు మాదిగ, యాదగిరి నాయక్, టీచర్ నరసింహులు, కె. నరసింహులు, జె. ఆంజనేయులు, యాదగిరి, నారాయణ, శీను, రాజు, నర్సింహులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# షాలెం ఎంబి సంఘం చర్చి షెడ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17(వార్త వేదిక సూర్య ):

మహబూబ్‌నగర్ నగరంలోని షాలెం ఎంబి సంఘంలో ముడా నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన నూతన చర్చి షెడ్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజల అభివృద్ధికి, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముడా నిధులతో నిర్మించిన నూతన షెడ్ వల్ల సంఘ సభ్యులు వివిధ కార్యక్రమాలను మరింత సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

మహబూబ్‌నగర్ నగర అభివృద్ధిలో ప్రతి వర్గం, ప్రతి సంఘం భాగస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్,



ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, స్థానిక కార్పొరేటర్ వాణి శ్రీ ప్రశాంత్, కల్వరి ఎంబి చర్చి పాస్టర్ వరప్రసాద్, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు దాసరి సామెల్, సంఘం ప్రతినిధులు ఎంఎస్ రవికుమార్, టైటస్ రాజేందర్, చిన్న రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ జీవితమే ఒక సందేశం: ఎంపీ మల్లు రవి

### మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి: ప్రభుత్వ విప్ యెన్నం..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17(వార్త వేదిక సూర్య ):

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ భవన్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పూలే, అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ముఖ్యంగా విద్యార్థులు చదువును జీవితంలో ప్రధాన లక్ష్యంగా చేసుకోవాలని సూచించారు. మహనీయులు తమ జీవితాలను అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని, విద్య, జ్ఞానం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని విశ్వసించారని తెలిపారు. పేద, అణగారిన వర్గాల పిల్లలకు విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని యెన్నం అన్నారు. పిల్లలకు సరైన సాన్నిధ్యం, ప్రోత్సాహం, విద్య అందిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మహబూబ్‌నగర్‌లో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ట్రిపుల్ ఐటీ, ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల వంటి విద్యా సంస్థలను ఏర్పాటు చేసేందుకు



కృషి చేస్తున్నామని చెప్పారు. ట్రిపుల్ ఐటీలో మహబూబ్‌నగర్ విద్యార్థులకు గణనీయమైన సంఖ్యలో సీట్లు సాధించామని, అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు. పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడంతో కార్యక్రమం ముగియకూడదని, వారి ఆశయాలను జీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి లభిస్తుందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను చదివించాలని, ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని, ప్రతి ఉద్యోగి తన వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పూలే చూపిన విద్యా మార్గం, అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గం మనందరికీ శాశ్వత మార్గదర్శకాలని, పేద, అణగారిన వర్గాల పిల్లలకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, ఎస్ఈ భీమా నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో అభివృద్ధే లక్ష్యం

### రాజకీయాలకు తావులేదు
### కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు..
### గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి:
### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి తప్ప రాజకీయాలకు కాదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని హైటెక్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ ఎక్సైజ్ కాంట్రాక్టర్ వాల్దాస్ ప్రతాప్ గౌడ్ మిత్రబృందంతో పాటు వివిధ పార్టీలకు చెందిన సుమారు 2 వేల మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లోకి వచ్చే ప్రతి ఒక్కరినీ గౌరవంతో స్వాగతిస్తామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం..

కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్‌లోకి తీసుకురావడం తమ ఉద్దేశం కాదని యెన్నం స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, యువతకు అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపైనే తమ దృష్టి ఉందన్నారు.

తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు వంటి మౌలిక వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రజాప్రతినిధుల అసలు బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించి వారు ఉన్నతస్థాయికి ఎదిగేలా వాతావరణం కల్పించడమే నిజమైన ప్రజాసేవ అన్నారు.

గ్రామస్థాయి నుంచే కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలి..



కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, సాధికారత మార్గంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు, యువతకు సమాన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన ప్రతాప్ గౌడ్, బాగన్న గౌడ్, జగన్మోహన్ గౌడ్ తదితరులను ఎమ్మెల్యే అభినందించారు. బాగన్న గౌడ్ వంటి నాయకులు యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు చేస్తున్న కృషిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, గొర్రెల కాపరుల సహకార సంఘం చైర్మన్ శాంతన్న యాదవ్, నాయకులు మైత్రి యాదయ్య, ఓబీసీ సెల్ చైర్మన్ రాజు గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ బాలయ్య తో పాటు మహబూబ్‌నగర్ నగర కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి: వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య ):

జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఇన్‌స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ రాబోయే పండుగలను ప్రజలందరూ సోదరభావంతో, పరస్పర గౌరవంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. మతపరమైన అంశాలపై వచ్చే అపోహలు, పుకార్లను నమ్మవద్దని, ఇతర మతాల మనోభావాలను గౌరవిస్తూ సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు



ప్రచారాలను నమ్మకుండా, వాటిని వ్యాప్తి చేయకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రజల సహకారంతో పండుగలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఇన్‌స్పెక్టర్ అప్పయ్య తెలిపారు. సమావేశంలో హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొని శాంతియుత వాతావరణం కోసం పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.






## నవబుపేటలో భగ్గుమన్న బిఆర్ఎస్..

### సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది..
### షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, రైతు బీమాపై కుట్రలను అడ్డుకుంటాం: బీఆర్ఎస్ నేతలు

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):

పేద రైతుల, ఆడపిల్లల కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు, మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి ఆదేశాలనుసారం నవాబుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, రైతు బీమా వంటి పథకాలను తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు ప్రజలకు ఉపయోగపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో చేతులెత్తేసే పరిస్థితికి వచ్చిందని విమర్శించారు. పేదల కష్టాలు తీర్చే పథకాలను కొనసాగించాల్సింది పోయి వాటిని ఎత్తివేయాలని చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు నైజాన్ని బయటపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడపిల్లల వివాహం పేద కుటుంబాలకు భారంగా మారకుండా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థిక అండగా నిలిచాయని, రైతు కుటుంబంలో అనుకోని విషాదం చోటుచేసుకున్నప్పుడు రైతు బీమా ఎంతో భరోసా కల్పించిందని నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి పథకాలను రద్దు చేయడం అంటే నేరుగా పేదలు, రైతుల పొట్టకొట్టడమేనని ఘాటుగా విమర్శించారు. "ప్రజల కోసం తెచ్చిన పథకాలను రద్దు చేస్తే చూస్తూ ఊరుకోం.. పేదల హక్కుల కోసం రోడ్డెక్కి పోరాడుతాం" అని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ప్రజలకు మేలు చేసే పథకాలను రాజకీయ కక్షతో నిర్వీర్యం చేయడం మానుకోవాలని, సంక్షేమ పథకాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నవాబుపేట అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. పేదలు, రైతులు, మహిళల తరఫున బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దెబ్బతీసే ఏ నిర్ణయాన్నీ బీఆర్ఎస్ పార్టీ సహించబోదని, అవసరమైతే మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బీఆర్ఎస్ పార్టీ సభ్యులు, నాయకులు, నూతన సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరికీ పార్టీ నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ఇదే ఐక్యతను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## పేదింటి కలకు ఇందిరమ్మ ఇంటి భరోసా..

### ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎల్పటి ఆశోక్ కుమార్

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):



చౌడాపూర్ మండలం మక్త వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఉమ్మడి కుల్కచర్ల పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ ఎల్పటి ఆశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఎంపీడీఓ సోమలింగం, ఎలక్ట్రికల్ ఏఈ మోతిలాల్, గ్రామ సర్పంచ్ కవిత హరినాథ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారురాలు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పేదింటి కలకు ఇందిరమ్మ ఇంటి భరోసా! ఇందిరమ్మ ఇల్లు తమ కుటుంబానికి ఎంతో భరోసా కల్పించిందని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, మండల సర్పంచులు పరిగి నవీన్, శీను, భాస్కర్, రవి, తుకారాం, చెన్నయ్య, రఘు, గుండియా నాయక్, సొసైటీ డైరెక్టర్లు వెంకటయ్య, చెన్నయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ సలీం, ఉపసర్పంచ్ రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామారావు, లాలు, ప్రసాద్, సంతోష్, గోపాల్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగాల అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పరిశీలించిన ఎస్పీ..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని జిల్లాలకు చెందిన ఆర్టీసీ డ్రైవర్, శ్రామిక్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రక్రియను జిల్లా ఎస్పీ డి.జానకి, పరిశీలించారు.



మహబూబ్‌నగర్ నుంచి 21 మంది, నాగర్‌కర్నూల్ నుంచి 21 మంది, వనపర్తి నుంచి 14 మంది, గద్వాల నుంచి 14 మంది, నారాయణపేట నుంచి 14 మంది చొప్పున మొత్తం 84 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నారు. వీరిలో 64 మంది డ్రైవర్ పోస్టులకు, 20 మంది శ్రామిక్ పోస్టులకు ఎంపికైన వారు ఉన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ అర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏ ఓ రుక్మిణీ భాయ్, అర్ ఐ లు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ) ఆగస్టు 17 వార్తా వేదిక సూర్య**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి వివి ధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 102 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 66, మున్సిపాలిటీ 7,సర్వే ల్యాండ్స్ 6, స్పెషల్ డిప్యూటీ యూనిట్ 4, గ్రామీణ అభివృద్ధి శాఖ 3, ఎస్సీ డెవలప్మెంట్ 2, ఇరిగేషన్ 2, హౌసింగ్ 2,



విద్యాశాఖ 2, డిఎల్పిఓ 2, బీసీ సంక్షేమం, వైద్య ఆరోగ్య, చేనేత మరియు జౌళి, ఉపాధి కల్పన, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో



పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్ , కృతిక, జెడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మండల కేంద్రానికి జనరల్ బాలుల సంక్షేమ వసతి గృహం మంజూరు చేయాలి

**-వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు**

**వలిగొండ: ఆగస్టు 17 ( వార్తా వేదిక సూర్య )**

వలిగొండ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాలుల సంక్షేమ వసతి గృహాన్ని తక్షణమే మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో గతంలో రెండు సంక్షేమ వసతి గృహాలు ఎస్సీ,బీసీ బాలుల వసతి గృహాలు ఉండేవి అవి ఎత్తివేయడం జరిగింది అన్నారు. ఈ మండలంలో పేద విద్యార్థులు చదువుల రిత్యా మండల కేంద్రంలో చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని గతంలో ఎత్తివేసిన హాస్టల్లో స్థానంలో ఒక జనరల్ వసతి గృహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించాలన్నారు మండల కేంద్రంలో వలిగొండ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ఆదర్శ పాఠశాల కళాశాల,ఎన్సిసి విద్యార్థులు చాలామంది మండల కేంద్రంలో ఉండి చదువుకోవడానికి సిద్ధంగా ఉన్నారు కానీ ఉండేందుకు షెల్టర్ హాస్టల్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ రవాణా సౌకర్యాలు దూరంగా నుండి వస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నారు ప్రభుత్వం వెంటనే వలిగొండ మండల కేంద్రంలో హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ గా ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రహీం రాకేష్ సాయి సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



# కూచిపూడి నాట్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు




**మోత్కూరు, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):**మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అక్షర,సెయింట్ ఆన్స్,సెక్రెడ్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు కూచిపూడి నాట్యంలో చక్కని ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నారు. 80 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ లోని తెలుగు లలిత కళాతోరణంలో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో కూచిపూడిలో “తెలంగాణ తల్లికి వందనం - భరతమాతకు అభివందనం” అనే అంశంపై చేసిన కూచిపూడి నాట్యానికి అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు పసల విజయ మరియన్న, రాజిడి రవీందర్ రెడ్డి,పాఠశాలల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు. అక్షర ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన గాదెనబోయిన సాయి నక్షత్ర, సెక్రెడే హార్ట్, సెయింట్ ఆన్స్ పాఠశాలలకు చెందిన పారునంది విమల,అస్మిత, హాసిని,సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియంకు చెందిన ఉజ్వల, చైత్ర, శ్రీనిధి, సాయి,ఉష, జైతిన్, జీవ,ఎడ్ల అర్జున్ శర్వరి, మౌనిక, ఇషా ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నారు. వారి వెంట కూచిపూడి,భరత నాట్యం గురువు దుస్సా మానస ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ అధ్యక్షులు పద్మా వెంకటేష్, కార్యదర్శి ఎం. రామదాసు, సంగీతిక కళా నిలయం అధ్యక్షురాలు జే.అనిత ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# 31వ వార్డ్ బంజారాహిల్స్‌లో ఘనంగా ముగిసిన తీజ్ ఉత్సవాలు

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 17**



భువనగిరి పురపాలక 31వ వార్డు బంజారాహిల్స్‌లో గత తొమ్మిది రోజులుగా బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన తీజ్ ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో బంజారా మహిళలు, యువత, బస్తీ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా ఉత్సవాలను విజయవంతం చేశారు.బంజారా సమాజంలో తీజ్ పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. ఆడపడుచుల ఆత్మీయత, కుటుంబ సంక్షేమం, పంటల సమృద్ధి, సుఖసంతోషాలు, ప్రకృతి పట్ల గౌరవం, బంజారా సంస్కృతి--సంప్రదాయాల పరిరక్షణ తీజ్ పండుగ ప్రధాన ఉద్దేశాలుగా భావిస్తారు. ముఖ్యంగా బంజారా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ తీజ్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయానికి నిదర్శనం.ఈ సందర్భంగా కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ , వెంకట్ నర్సింగ్ నాయక్ , మాట్లాడకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తీజ్ ఉత్సవాల ద్వారా యువతకు బంజారా సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు, సమాజంలో ఐక్యత, సోదరభావం, మహిళల భాగస్వామ్యం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ , వెంకట్ నర్సింగ్ నాయక్ , పూజారులు బానోత్ భీమా, భూక్యా రవి, ఉత్సవ కమిటీ సభ్యులు బానోత్ సంతోష్ , కాలి, ,బానోత్ జానయ్య, బానోత్ సోమయ్య, బానోతు సరోజ , బానోత్ లలిత, బానోత్ జ్యోతి, బానోత్ అనుషా, బానోతు శత్రు నాయక్” గుగులోతు ఇందల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ మజహర్, ఆబేదాలి, రాయల్ దయాగ్నొస్టిక్ అధినేత మొహమ్మద్ షఫీయుద్దీన్, సలీం, బస్తీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన తీజ్ ఉత్సవాలు ప్రశాంతంగా, సంప్రదాయబద్ధంగా విజయవంతం కావడంతో నిర్వాహకులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.



# వందే మాతరం గేయాన్ని అవమానించిన కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలి



**భువనగిరి టౌన్ ఆగస్టు 17, వార్త వేదిక సూర్య :** భువనగిరి వినాయక చౌరస్తా వద్ద బీజేపీ, ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లక్షలాది మంది వీరుల్లో దేశభక్తిని రగిలించిన పవిత్ర జాతీయ గేయం ‘వందే మాతరం’ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కించపరచడం అత్యంత హేయమైన చర్య అని బీజేపీ, ఎస్సీ మోర్చా పట్టణ కమిటీ నాయకులు తీవ్రంగా ఖండించారు.

జాతీయ గేయాన్ని అవమానించిన కాంగ్రెస్ నాయకుల వైఖరికి నిరసన ఈ సందర్భంగా బీజేపీ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు గాయపాక పృథ్వీరాజ్ మాట్లాడుతూ భారతమాత ప్రతిష్టకు, జాతీయ చిహ్నాలకు కాంగ్రెస్ నాయకులు పదేపదే భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి భారతీయుడు పవిత్రంగా భావించే వందే మాతరం గేయాన్ని అగౌరవపరచడం వారి దిగజారుడు రాజకీయాలకు, అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. వందే మాతరం గేయాన్ని కించపరిచిన కాంగ్రెస్ నాయకులు వెంటనే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, జాతీయ గేయాన్ని అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పే వరకు బీజేపీ, ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు తుమ్మల యాస్మిన్, బండారు స్వర్ణలత, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి, రమేష్ కోటి, కారుపాటి రాజు, ఎర్రవెల్లి నాగరాజు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివ కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆర్థిక చేయూత



**రామన్న పేట ఆగస్టు 17 (వార్తా వేదిక సూర్య )** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్యాల శివ మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి శివ కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా రూ.16,300 ఆర్థిక సహాయాన్ని శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శివ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులను స్థానికులు అభినందించారు

# కాటపల్లిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**- డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఎస్ఐ కుమారస్వామి యాదవ్**

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే**

**కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



**మోటకొండూరు, ఆగస్ట్ 17(వార్త వేదిక సూర్య):-** రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా కాటపల్లి ప్రధాన రహదారిపై పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం వాహన తనిఖీలతో పాటు ప్రత్యేకంగా ‘డ్రంక్ అండ్ డ్రైవ్’ (మద్యం సేవించి వాహనాలు నడపడం) తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అటుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర ఆటోలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ప్రయాణ సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని, వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ అధికారుల ఆకస్మిక పర్యటన

**భువనగిరి,ఆగస్ట్ 17(వార్త వేదిక సూర్య):-** మండలం తాజ్‌పూర్: గ్రామంలో పి ఎం యు--స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ఐ ఎస్ సి ఐ హైదరాబాద్ పంచాయతీరాజ్ విభాగం అధికారులు సోమవారం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. స్వచ్ఛ భారత్ యాదాద్రి భువనగిరి జిల్లా కో-ఆర్డినేటర్ మిర్యాల మురళి ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. సర్పంచ్ శ్రీమతి ర్యాకల సంతోష, శ్రీ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు ముందుగా మంకీ ఫుడ్ కోర్ట్ (వానర పండ్ల తోట)ను సందర్శించారు. అనంతరం పల్లె ప్రకృతి వనం నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్, రహదారులకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ప్లాంటేషన్లను పరిశీలించి మొక్కల పెంపకం, సంరక్షణపై సూచనలు చేశారు.అనంతరం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన అధికారులు ఇటీవల పునరుద్ధరించిన ఆధునిక సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. వర్షపు నీటి సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హార్వెస్టింగ్ మ్యాజిక్ సోక్ పిట్, కిచెన్ గార్డెన్ ద్వారా సేంద్రియ కూరగాయల వినియోగాన్ని పరిశీలించి సర్పంచ్‌ను అభినందించారు.గ్రామ డంపింగ్ యార్డును సందర్శించిన అధికారులు తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక హానికర వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ, ఇతర వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేసే విధానాలను పరిశీలించారు.అలాగే గ్రామంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ఎదీ+=ూవీ+ పథకం కింద జలసిరి కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న ఇంటింటి ఇంకుడు గుంతలను పరిశీలించారు. వాటి ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు వివరించారు. ప్రధాన చౌరస్తాలు, వార్డుల్లో ఏర్పాటు చేసిన చెత్త సేకరణ డబ్బాల నిర్వహణను పరిశీలించి, గ్రామంలో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని చూసి అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు.గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సోక్‌పిట్, సామూహిక డ్రైనేజీ లైన్ ఇంకుడు గుంతతో పాటు భూగర్భ జలాల పెంపు కోసం ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఫార్మ్ పాండ్‌ను కూడా అధికారులు పరిశీలించారు.

తదుపరి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందుతున్న పౌష్టికాహార సరఫరా వివరాలను తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని కిచెన్ గార్డెన్‌లో పండిస్తున్న సేంద్రియ




కూరగాయలను పరిశీలించి, పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు చేపడుతున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ ఆవరణలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అధికారులు వైద్య సేవలు, మందుల పంపిణీ, వ్యాక్సినేషన్ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఏ ఎస్ సి ఐ అధికారులను సర్పంచ్ ర్యాకల సంతోష, ర్యాకల శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ, తాజ్‌పూర్ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి, పారిశుధ్య, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను పరిశీలించి విలువైన సూచనలు, సలహాలు అందించిన అధికారులకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు అందించిన సూచనలను పాటిస్తూ గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆరోగ్యకరమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

ఈ పర్యటనలో సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు మహ్మద్ గాలిబీ యాకుబ్, షేక్ అహ్మద్, ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, కారోబార్ సుగుణాకర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి కొండపైన ఉద్యోగి అంతర్గత బదిలీని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్**



**యాదగిరిగుట్ట ఆగష్టు 17 (వార్త వేదిక సూర్య) :** కాంగ్రెస్ నాయకులు కొండపైన దర్జాగా దర్శనాల దందా చేస్తున్నారు. ఎమ్మెల్యే పిఏ అని చెప్పుకుంటూ నచ్చని అధికారులను నానా బూతులు తిడుతూ ఎమ్మెల్యే ఒత్తిడి తోటి ఇష్టారాజ్యంగా అంతర్గత బదిలీలు చేస్తున్నారు. రోజు కొన్ని వందల కార్లు కొండపైకి ఉచితంగా పంపించాలని, అలాగే రూపాయి చెల్లించకుండా స్పెషల్ దర్శనం కావాలని చెప్పి అధికారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారికి ఎవరైనా ఎదురు చెప్తే వాళ్లని దుర్భాషలాడుతూ బెదిరింపు లు చేస్తున్నారు. ఆలయ ఈవోను కూడా తీసేసి ఎమ్మెల్యే, ఈఓ సీట్ లో కూసుంటే బాగుంటుంది అని, అదే ఉద్యోగుల స్థానం లో మీ కార్యకర్తలను ఉద్యోగస్తులుగా నియమించుకోవాలని కర్రె ప్రవీణ్ ఎద్దేవా చేశారు. ఎందుకంటే ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడు కూడా లేదు. ఇప్పటివరకు దేవస్థానం అభివృద్ధికి రూపాయి కేటాయించక పోగా అదేదో కాంగ్రెస్ నాయకుల సొంత ఆస్తి లాగా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ దేవస్థాన ఆదాయాన్ని గండి కొడుతున్నారు. ఇలాంటి సిగ్గుమాలిన పనులకు ఎమ్మెల్యే సమర్థించడం నిజంగా సిగ్గుచేటు, ఒక చిన్న స్థాయి ఉద్యోగిని ట్రాన్స్ఫర్ చేయాలని ఒత్తిడి చేయడం మీ స్థాయికి తగ్గట్టుగా లేదు. కాబట్టి తక్షణం ఇలాంటి చర్యలు మానుకోండి, ఆ యొక్క ఉద్యోగికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాము. ఇలాంటి చర్యలు ముందు ముందు జరిగితే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట ఆగష్టు 17 (వార్త వేదిక సూర్య) :**యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బెదరబోయిన రవి తండ్రి బెదరబోయిన పెంటయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, ని యోజ కవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పరా మర్శిం చడం జరిగింది. ఆమె వెంట మండల నాయకులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 90 || మంగళవారం || ఆగస్టు, 18, 2026



# యాదాద్రి భువనగిరి

# పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు చేరువ కావాలి

**- సర్ ఫేస్ టు ప్రక్రియపై దిశా నిర్దేశం చేసిన ఎసిసి తెలంగాణ ఇన్చార్జి**

**- ఉమ్మడి నల్గొండ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు**

**ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మణ్, బీర్ల ఐలయ్య**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ) ఆగస్టు 17 వార్తా వేదిక సూర్య :** ఉమ్మడి నల్గొండ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం భువనగిరి పట్టణంలోని న్యూ వివేరా హోటల్‌లో సోమవారం నాడు జరిగింది. భువనగిరి జిల్లాకు సంబంధించిన అంశాలపై డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ , జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ , పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రోడ్లు-భవనాలు ఒ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు.

సమావేశంలో పార్టీకి సంబంధించిన వివిధ కమిటీల ఏర్పాటు, తాజా రాజకీయ పరిస్థితులు, సర్ ఫేజ్-2 కార్యాచరణ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు మాట్లాడుతూ, సర్ ఫేజ్-2 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించే ందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. అలాగే పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉందని తెలిపారు. జిల్లాలో సర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. ఫేస్ టు ప్రక్రియలు కూడా అదే స్ఫూర్తితో విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలు ఎలాంటి తప్పులు అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సర్ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్లు, పీసీసీ జనరల్ సెక్రటరీలు, కొజ జిల్లా అధ్యక్షులు, ఎస్సీ, ఎస్ టి, ఓ బి సి, మైనారిటీ, మహిళా విభాగాల జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.





# ఉద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం

**19న భువనగిరిలో ధర్నా**



**భువనగిరి, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య)** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని, ప్రత్యేక రాష్ట్రం కోసం వారు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి భవిష్యత్ తరాల కోసం పోరాడారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. 'నీళ్లు, నిధులు, నియామకాలు' నినాదంతో సాగిన ఉద్యమంలో ఉద్యోగులు సుదీర్ఘకాలం పోరాటాలు, సమ్మెలు నిర్వహించి రాష్ట్ర సాధన ఉద్యమాన్ని బలోపేతం చేశారని పేర్కొన్నారు. ఉద్యోగులు కేవలం ఉద్యోగులు మాత్రమే కాదని, వారు తెలంగాణ ఉద్యమకారులని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉద్యోగుల సంక్షేమానికి అప్పటి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. 2015లో 10వ పే రివిజన్ కమిషన్ 29 శాతం ఫిట్‌మెంట్ సిఫారసు చేయగా, అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 43 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిందన్నారు. అలాగే 2021లో తొలి తెలంగాణ పే రివిజన్ కమిటీ 7.5 శాతం ఫిట్‌మెంట్ సిఫారసు చేయగా, ప్రభుత్వం అదనంగా 22.5 శాతం కలిపి మొత్తం 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని రాకేష్ రెడ్డి ఆరోపించారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ద్రవ్యోల్బణం, కుటుంబాలపై పెరుగుతున్న ఆర్థిక భారానికి అనుగుణంగా కొత్త పీఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. కొత్త పే రివిజన్ కమిషన్ ప్రక్రియను వేగవంతం చేసి ఉద్యోగులకు న్యాయమైన ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వారి సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 19న భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించనున్న ధర్నాకు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బీర్ మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, కౌన్సిలర్లు, సర్పంచులు, మైనార్టీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనే ఆయుధం.. గంజాయిపై యుద్ధం

**రామన్నపేట, ఆగస్టు 17( వార్తా వేదిక సూర్య)** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, విద్యపై దృష్టి సారించాలని రామన్నపేట ఎస్సై (ఎస్‌హెచ్‌ఓ) సతీష్ సూచించారు. మండలంలోని వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సోమవారం సదస్సు నిర్వహించారు. నకిరేకంటి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్సై సతీష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మత్తు పదార్థాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి ఎస్సై మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు మనిషిని గొప్పవాడిని చేయవని, జీవితాన్ని నాశనం చేస్తాయని అన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌ను కేవలం విద్యా సంబంధిత అవసరాలకే వినియోగించాలని సూచించారు. బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని, వాటి మాయలో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. గంజాయిని కొన్ని సందర్భాల్లో చాక్లెట్ వంటి రూపాల్లో కూడా పిల్లలకు అందించే అవకాశం ఉందని, అపరిచితులు ఇచ్చే వస్తువులను తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం, సిగరెట్లు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను పూర్తిగా బహిష్కరించి, చదువుపైనే దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112, 100 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్సై సతీష్ తెలిపారు. మత్తుకు బానిస కాకుండా.. భవిష్యత్తుకు పునాదులుగ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుకు బానిస కాకుండా తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని అన్నారు. చదువుతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.




గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వార్డు సభ్యుడు గంజి భాస్కర్, దివ్యాంగుల పోరు రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి అశోక్, ఇడెం శ్రీనివాస్, ఆటిపాముల పెద్దలు, పాఠశాల ఇన్‌చార్జి సత్తిరెడ్డి తదితరులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "నీ జీవిత లక్ష్యం చదువు.. నీ భవిష్యత్తు మత్తు కాదు. నీ మనసు లక్ష్యం వైపు, నీ బుద్ధి విజయం వైపు, నీ ఆలోచనలు భవిష్యత్తు వైపు, నీ అడుగులు విజయపథంలో ఉండాలి" అంటూ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. మత్తుకు బానిసై అట్టడుగు స్థాయికి దిగజారకుండా, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలి



**మోత్కూరు, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో విద్యుత్ వెలుతురు సక్రమంగా లేకపోవడంతో ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో నోడల్ అధికారికి ఆ కాలనీవాసులు దరఖాస్తు అందజేశారు. ఈ నెల 20న ముత్యాలమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించనున్న నేపథ్యంలో అధికారులు స్పందించి విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి ఐమాక్స్ లైట్లు అమర్చాలని వినతిపత్రంలో కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేసినట్లు వారు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల వివరాలను నోటీసు బోర్డుపై ప్రదర్శించాలని బిజెపి వినతి. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రైవేట్, ఎయి డేడ్ పాఠశాలలో ఇస్తానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

# యాదగిరిగుట్ట పట్టణంలో నాణ్యత లేని పనులు

**- బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్**

**యాదగిరిగుట్ట ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య) :** పట్టణంలోని పాత గుండ్లపల్లి , అంగడి కింద ఉన్నటువంటి సిసి రోడ్ , అమృత్ వాటర్ పైప్ లైన్ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్రం పట్టణ అభివృద్ధి కోసం 25 కోట్లు సీసీ రోడ్ ల కోసం, తాగునీటి కోసం 40 కోట్లను అమృత్ స్కీమ్ లో భాగంగా కేటాయించడం జరిగింది. యాదగిరిగుట్టలో కాంట్రాక్టర్లది ఇష్టారాజ్యంగా నడుస్తుంది, వీళ్ళు పెద్ద పెద్ద నాయకులకు బినామీలుగా ఉండి చేసినటువంటి పనులలో నాణ్యత లేకుండా పనులు చేస్తున్నారు. బాయ్స్ హాస్టల్ నుండి స్మశానవాటిక వరకు సిసి రోడ్ పోసి ఆరు నెలల సమయం కూడా కాలేదు,



అప్పుడే భారీగా పగుళ్లు ఏర్పడ్డాయి. రోడ్డుకు ఇరువైపుల మట్టి పోయకపోవడం ద్వారా వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవడమే కాకుండా ప్రమాదాలు కూడా జరిగినాయి. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేంద్రం ఇచ్చినటువంటి అమృత్ స్కీమ్ లో భాగంగా 40 కోట్లతో పనులు చేస్తున్నారు. ఆ పనులలో భాగంగా కాంట్రాక్టర్ సిసి రోడ్లు పగలగొట్టి ఏడాది గడుస్తున్నా కూడా ప్యాచ్ వర్క్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అవసరం లేని చోట కూడా సీసీ రోడ్లు పగలగొట్టి పైపులు వేయడం జరిగింది. వీళ్లను పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా వారిచ్చేటువంటి మూటలకు అమ్ముడుపోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం మేల్కొని ఆ యొక్క కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి బిల్లులు నిలిపియాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్యామ్ సుందర్ , బెలిదే అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు నరేష్, సురేష్, ఉపాధ్యక్షులు మిర్యాల కృష్ణ, కర్ణ, దొమ్మాట నరేష్ ,బోడ బుచ్చి బాబు, అలుల దేవేందర్, వంశీ, బుదారం రమేష్, కాలూరి విజయ్ , లక్షయ్య, శ్రీశైలం, వంశీ, చందు, శ్యామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల వైవిధ్వీకరణపై రైతులకు అవగాహన

**మోత్కూరు, ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య);** ఈ ఏడాది ఎల్ ని ఓ ప్రభావం ఉన్నందున. రైతులు వరి వంటి ప్రధాన పంటలపై ప్రధాన ఆధారపడకుండా బంతిపూలు, కూరగాయల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి అన్నారు. సోమవారం మండలంలోని పాటిమట్ల, ముషిపట్ల గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల వైవిధ్వీకరణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పంటల వైవిధ్వీకరణ వల్ల కలిగే ప్రయోజనం వివరించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని మంగళగడ్డ కు చెందిన జినుకల సరోజన 1.20 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న బంతిపూల తోటను వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులతో కలిసి కీర్తి సందర్శించారు. ఎకరాకు 8000 రూపాయలు ప్రభుత్వ సబ్సిడీ అందించే అవకాశం ఉందని, నిబంధనలు, అర్హత మేరకు రైతులు సద్వినియం చేసుకోవాలని సూచించారు. బంతి పూల తోట తో పాటు కూరగాయల సాగును కూడా విస్తరించి మార్కెట్ అవకాశాలు వినియోగించుకోవాలని సూచించారు. పంట సాగు ప్రభుత్వ రాయితీలు ఉజ్వల పంటల ద్వారా ఆదాయం పెంచుకునే అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జి కళ్యాణి, ఆర్ సింహ ప్రసాద్, జి సోమప్ప తదితరులు పాల్గొన్నారు.



# హమాలీలకు దుస్తులు పంపిణీ

**మోత్కూరు, ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య):** వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన దుస్తులను సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక, కర్షక పేద వర్గాలకు న్యాయం చేసేందుకు ప్రజాపాలన ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి డైరెక్టర్లు మహ్మద్ సమీర్ వినోద, నర్సింహ్మ, సోమయ్య, బుస్సరవి, సోమ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడు కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**మోత్కూరు, ఆగస్టు 17 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన ఎలిమినేటి సంతోష్ అకాల మృతిచెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన సంతోష్ మృతితో ఆయన కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న తోటి స్నేహితులు కలిసి రూ. 1,40,000 (ఒక లక్ష నలభై వేల) ఆర్థిక సహాయాన్ని సోమవారం సంతోష్ సతీమణి రజితకు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ సంతోష్ మృతి తమకు, ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కష్ట సమయంలో సంతోష్ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, భవిష్యత్ లో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ స్నేహితులు షాకీరద్దీన్, కారుపోతుల వెంకన్న, పురుగుల శ్రీను, కోమటి మత్స్య గిరి, గనగాని అనిల్,నిలిగొండ శేఖర్, బుర్ర సంతోష్, మహ్మద్ సమీర్, అవిశెట్టి కిరణ్ కుమార్, బోల్లెపల్లి శ్రావణ్,దోర్న హరీష్, నరేష్ పాల్గొన్నారు.



# కారు బైక్ డీ : ఒకరికి తీవ్ర గాయాలు

**మోత్కూరు, ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం అనాజీపురం చౌరస్తాలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాలిగౌరారం మండలం ఎన్జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన మురారిశెట్టి చంద్రయ్య (72) కిరాణా వ్యాపారి సామగ్రి కొనుగోలు చేసేందుకు మోత్కూరుకు వచ్చాడు. సామగ్రి కొనుగోలు అనంతరం బైక్ (టి.ఎస్. 05 ఈ .కే 4008) పై స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో అనాజీపురం చౌరస్తా వద్ద హైవే 930పీని దాటుతుండగా తిరుమలగిరి వైపు నుంచి వలిగొండ వైపు వెళ్తున్న కారు (టీజీ 04 టి 8541) వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చంద్రయ్య రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా,సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అనంతరం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాద పరిస్థితులను పరిశీలించారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడిగా నియామకం బత్తిని ఉప్పలయ్య గౌడ్‌కు సన్మానం

**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 17 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడిగా, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆత్మకూరు (ఎం) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందడి అనంత రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, బీసీ సెల్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, కొరటికల్ ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేష్, మండల నాయకులు తండ శ్రీశైలం, కట్టేకోల హనుమంతు, పల్లెపహాడ్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎగ్గిడి యాదగిరి, సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల మహేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్, పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్, పల్లెపహాడ్ బూత్ ఏజెంట్ దాసరి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**